
Raghu
యంగ్ బ్రైడ్
కొల్లూరి సూర్యకుమారి

'విమ్మీ...విమ్మీ... ఇంకా లేవలేదూ? అప్పుడే ఏడవుతోంది' అంటూ వచ్చింది వదిన సరోజ.

'అబ్బ ఏమిటి నీ గొడవ కాస్సేపు పడుకోనీ' అంటూ గోడవైపు తిరిగి పడుకుంది విమల.

'విమ్మీ అప్పుడే కలలు కంటున్నావా?' అంది సరోజ ఆనందంతో ఉక్కిరిబిక్కిరౌతూ.

'ఊఁ' అని విదిలించుకుంది వదిన చేతిని

'విమ్మీ! ఇంకా ఏమిటి పడక' అంటూ నారాయణ వచ్చాడు హడావిడిగా. 'సరూ, వెళ్ళి మా అమ్మక్కాస్త హెల్ప్ చెయ్యి. అదే లేస్తుందిలే' అన్నాడు కొంచెం చిరాగ్గా.

'అత్తయ్య లేపి రమ్మన్నారు' అని నొచ్చుకుని అక్కణ్ణుంచి వెళ్ళిపోయింది.

వాళ్ళ సంభాషణ వింటూనే ఉన్న విమల గబగబా లేచింది నిద్ర బద్ధకం వదిలించుకుని. చెల్లెల్నేమీ అనలేక భార్య మీదే చిరాకు ప్రదర్శిస్తాడు, నారాయణ. విమలకూ తెలుసు అన్నయ్య సంగతి. సరోజమీద అనవసరంగ చిరాకు పడితే విమలకీ బాధేస్తుంది. సరోజకూడా చదువుకున్నదైనా ఎదురు మాట్లాడదు.

నారాయణ తన గదిలో డ్రెస్ చేసుకుంటున్నాడు. సరోజ భర్తక్కావలసిన వస్తువు లందిస్తూ అక్కడే ఉంది. బాత్రూంలో ఉన్న విమలకు అన్నా వదినల సంభాషణ విన్పిస్తోంది.

'అమ్మాయిని చూడకుండా కట్నం గురించే ముందు మాట్లాడ్డమేమిటండీ. అంటే వాళ్ళకి కట్నమే ముఖ్యమన్న మాట.'

'అదే మంచిదిలే. అమ్మాయిని చూసుకుని వెళ్ళి, తర్వాత అమ్మాయి నచ్చినా కట్నం నచ్చక వదిలెయ్యడంకంటె'

'కట్నం కోసం చూసే వాళ్ళదగ్గర అమ్మాయేం సుఖపడుతుంది?'

'వాళ్ళడిగింది ఇవ్వగలం మనం. అమ్మాయిని చూపిస్తే వాళ్ళు నచ్చ లేదంటే ఇంకో సంబంధం వెతకడం... అలాకంటే ఇదే బాగుంది.' అన్నాడు నారాయణ అద్దం బల్ల ముందు కూర్చుంటూ. 'మనం వాళ్ళడిగినంత ఇవ్వగలంకదా! అతను మెరైన్ ఇంజనీరు. మన విమల నచ్చితే అది చాలా అదృష్టవంతురాలు.'

'డబ్బు నచ్చిందిగా మొదట, విమలకేం లోటు నచ్చక పోవడానికి. అందం వుంది. చదువుంది. విమలకే అతడు నచ్చాలి.' అంది గర్వంగా.

'వదినా నీదే కరెక్ట్.' అంది వాళ్ళకి వినిపించేలా, తన గదిలోనుండే.

ఇద్దరూ తడబడ్డారు. విమల వచ్చింది నారాయణ గదిలోకి.

'సారీ, మీ మాటలు నేను వినలేదు. విన్పించాయి విన్నాను.' అంది సంజాయిషీగా నవ్వుతూ.

'భలేదానివే విమ్మీ. రహస్యమేం కాదులే.' అన్నాడు నారాయణ.

'పెద్ద ఆఫీసర్ట. నిన్ను చూసుకోడానికి...'

'విన్నాలే. అంతటి ఆఫీసరు రావడం అదృష్టం కదూ.' అంది విమల, తంగ నాచిలా.

'నిజంగా ఇదేకాని కుదిరితే అది మన అదృష్టం...'

'ఏమిటన్నయ్యా అదృష్టం డబ్బు ఇచ్చుకుని కొనుక్కునేటప్పుడు అదృష్టమేమిటి? మనకు సొమ్మౌతుంది. అంతే గాని...'

'అదికాదు విమ్మీ...'

'ఏదికాదు. నాన్న రెక్కల కష్టంవల్ల నిన్నూ నన్నూ చదివించేరు. కొంత వెనకేసేరు. ఆయన కష్టార్జితమే కదా! సరే ఎవరి వాళ్ళకు వారు పెడతారు. పోషిస్తారు. వదినకు రవ్వల దుద్దులు చేయించావంటే అది అదృష్టమా! డబ్బిచ్చావు. చేయించావు. గాడ్రేజ్ బీరువా కొన్నావు. అది అదృష్టమా! ఈ ఇల్లు కొన్నారు నాన్న. దీన్ని అదృష్ట మనరు. కృషికి ఫలితం దక్కిందనాలి. అదృష్టమంటే లాటరీలో గెలుపు రావడం. ఐశ్వర్యవంతుడు ఒక బీదపిల్లను ఆదర్శంగా పెళ్ళి చేసుకుంటే అది ఆమె అదృష్టం. అంతేకాని డబ్బిచ్చి కొనుక్కుంటూన్నప్పుడు ఇంక అదృష్టమేమిటి? ఎవరిసొమ్మతనుబట్టి వాళ్ళు కొనుక్కుంటారు.'

'మరీ అంత కసిగా అనకూడదు విమ్మీ: కట్నం అనేది వరదక్షిణ.'

'నీ కోసం ఇస్తున్నామే తప్ప ఎవరికో ఇవ్వడం లేదుగా. నాన్న నీ కోసమనే ఇన్సూరు చేసేరు. నీ డబ్బు నీ కివ్వడంలో ...' భార్యను సమర్థించేడు నారాయణ.

'నాకు ఇస్తున్నారా? ఐతే నా పేర బేంకులో వేస్తున్నారా? నాకు తెలుసు. వాళ్ళ చేతికివ్వాలి. ఇవ్వకపోతే పీటలమీద పెళ్ళి ఆగిపోతుంది.'

'అంతవరకు వస్తుందా ఏమిటి? ఇచ్చేవాళ్ళం పుచ్చుకునే వాళ్ళం చూసుకుంటాం. నీకెందుకు మధ్య. అయినా ఇంకా అబ్బాయిని చూడలేదు. ఎందుకీ వాదన' అంటూ బయటికి వెళ్ళిపోయాడు నారాయణ.

'అవును మరి. తనూ మగవాడేగా. తన మామగారు అప్పుచేసి తెచ్చిన కట్నమైనా పుచ్చుకున్నాడు హాయిగా. డబ్బు కిబ్బందిపడినా కట్నం వసూలు చేసుకుని మరీ పెళ్ళి చేసుకున్నాడు.'

అంది నారాయణ వెళ్ళినవైపే చూస్తూ. విమల కళ్ళలో నీళ్ళు తిరిగాయి అప్పుడే. ముఖం ఎర్రబడింది.

పీడించి పిండి మరీ వసూలు చేస్తారు. మగవారిదెంత కర్కశమైన మనస్సు! ఆడపిల్లని ఎంతో అపురూపంగా, ముద్దుగా చూసుకుంటారు తల్లిదండ్రులు. కాని ఆ పిల్లవల్ల ఏం సుఖపడుతున్నారు? అబ్బాయితో సమంగా చదువు చెప్పించి దానికి నాలుగింతలు కట్నాలు పొయ్యలేక మానలేక ఆడపిల్లవల్ల మానసికంగా వ్యథ చెంది అప్పుల పాలవుతున్నారు.

'విమ్మీ! నువ్వనుకున్నట్టు మీ అన్నయ్య కట్నం తీసుకోవడం నిజమే. అదేనా మీ అమ్మగారి తృప్తికోసం కాని ఆ సొమ్ము మీ అన్నయ్య వుంచుకోలేదు. మా చెల్లి పెళ్ళికోసం వద్దంటున్నా మా నాన్నగారి కిచ్చేశారు. ఆడపిల్ల సొమ్ము అందులో వాళ్ళిచ్చినదే తిరిగి తీసుకోవంటే అది మా గిరిజకు బహుమతిగా ఇస్తున్నానని చెప్పి ఇచ్చేసారు మీ అన్నయ్య.'

'నిజమా వదినా: నిజంగానా? తెలియక అన్నయ్యను అపార్థం చేసుకున్నాను. అన్నయ్యలాంటి వాళ్ళు మాటకొక్కరున్నా

త్రడపిల్ల లేరతో సంతోషించాలి.'

సరోజ కూడా మౌనంగా కూర్చుండి పోయింది కొద్దిసేపు.

'సరళా...విమ్మీ...ఏంచేస్తున్నార్రా' అంటూ వంట గదిలోంచి వచ్చారు మహాలక్ష్మమ్మగారు.

'ఈ చదువుకున్న పిల్లల్తో వచ్చిన గొడవే ఇది. ఒక్కర్తీ సీ పనంతా...' అని ఆవిడలో ఆవిడే గొణుక్కుంటూ వచ్చారు.

'వస్తున్నానత్తయ్యా' అంటూ ఖంగారుగా లేచింది. మంచంమీద కూర్చున్న దల్లా పడుక్కుంది, విమల.

'విమలకి తలనొప్పిగా వుందంటేనూ...' అని అబద్ధం ఆడేసింది సరళ.

'తలనొప్పా' అంటూ దగ్గర కొచ్చారు. కళ్ళెర్రగా వున్నాయి. 'ఏం పిల్లల్రా' అంటూ మెడమీదా మదురుమీదా చెయ్యి పెట్టి చూసారు జ్వరం తగిలిందేమోనని ఆత్రుతగా.

'సావిడిమట్టుకు కాస్త దులిపించమ్మా సరోజా. నాకింకా వంటింట్లో చాలా పనుంది. వాళ్ళెవాళే వస్తామని రాసారు. వో రెండ్రోజులు ముందు తెలిసినా పావకాశంగా అన్నీ చూసుకోవచ్చు.' అంటూ ఆవిడ వెళ్ళారు.

'నేను చేయిస్తాలెండత్తయ్యా' అంటూ సరోజకూడా వెళ్ళింది.

హాలులో షైనింగు పోయిన బ్రావ్ యాస్ట్రేలూ, ఖిల్లలమీదున్న వెండి విగ హాలూ మొదలైనవన్నీ శుభ్రం చేస్తోంది తను హాలు దులపమని పురమాయించి.

గడియారం ఠంగు ఠంగుమంటూ రెండు గంటలు కొట్టింది. మంచం మీద దొర్లుతున్న విమల లేచి ముఖం కడుక్కొచ్చి కూర్చుంది ఆలోచిస్తూ.

'విమ్మీ. లేచి తెములు. జడ వెయ్య మంటావా?' అంటూ వచ్చారు మహలక్ష్మమ్మగారు.

'ఎందుకమ్మా? ఎక్కడికెళ్ళాలిప్పుడు? అంది — కారణం తెలిసినా, తల్లి నోటి ద్వారానే వినాలని.

'ఎందుకేమిటే పిచ్చితల్లీ. నిన్ను చూడ్డానికి వాళ్ళొస్తున్నారు నిన్ను ఒకింటిదాన్ని చేసేస్తే ఇంక మా బాధ్యత తీరుతుంది. నేనూ మీ నాన్నగారూ నిశ్చింతగా వుంటాం కృష్ణా రామా అను

కుంటూ.' అన్నారు కూతురి బుగ్గలు నిమిరి గోముగా.

'ఏమిటో నీ పిచ్చి.' అంది తల్లివేపు జాలిగా చూస్తూ.

'నీకేం తెలుస్తుందే తల్లీ నా బాధ. నువ్వు హాయిగా కాపురం చేసుకుంటుంటే నీ మానాన్న నువ్వు......' ఇంక మాట పెగిలి రాలేదు. ఆ తల్లి కళ్ళు చెమ్మగిల్లాయి.

'ఏమిటమ్మా! నేను పెళ్ళి చేసుకుని వెళ్ళకుండానే ఇంత బాధ పడుతున్నావు. నిజంగా వెళ్తే...'

'ఇది బాధ కాదమ్మా. ఆనందం... ఆనందం అంటే ఇదేనమ్మా.' అంటూ కొంగుతో కళ్ళొత్తుకున్నారు. 'ఈ పట్టు చీర కట్టుకో. నీక్కావలసిన నగలు తీసి పెట్టుకో. ఇవిగో తాళాలు. లే.' అని తాళాలు చేతికిచ్చారామె.

మూడు గంటలవుతోంది మధ్యాహ్నం. సావిట్లో హడావిడిగా వుంది. పెళ్ళివారి కోసం పరంధామయ్యగారూ మహలక్ష్మమ్మగారూ అన్ని ఏర్పాట్లూ చేసి వారి కోసం వేచి వున్నారు. సరోజ తన పని పూర్తి చేసుకుని విమల గదిలోకి వచ్చింది.

గులాబిరంగు రుబీ వాయిల్ చీర కట్టుకుని హకోబా జాకెట్ వేసుకుంది. అతి సాధారణంగా వుంది. తన అందమే తనకు పెట్టని ఆభరణాలు.

'అన్నేర్పాట్లూ అయ్యాయి. ఇంక అబ్బాయీ అమ్మాయీ చూసుకోవడమే తరువాయి.' అంటూ విమల దగ్గరగా వచ్చింది.

'తీరుబడైందా? వదిన గారిక్కి.' అంది వేళాకోళంగా చిరుకోపంతో.

'ఊఁ. తమరి ముస్తాబింతేనా?' అంది ఎగాదిగా చూస్తూ.

'లేకపోతే గంగిరెద్దులా తయారవ్వాలా? ఆ వచ్చిన వాడు ముందరే పరిగెడ్తాడు.'

'అయితే ముందు జాగ్రత్త పడ్డావన్న మాట.' ఇద్దరూ నవ్వుకున్నారు.

'ఇదేమిటే ఈ చీర? నిక్షేపంలా పట్టు చీరుండగా.' అటుగా వచ్చిన తల్లి కూతుర్ని చూస్తూ విస్తుబోయారు.

'పెద్ద ఆఫీసర్ కదమ్మా ఆ వచ్చే అతను. పట్టుచీరలూ నగలూ అవి వోల్డు ఫాషను. బాగుండదులే. విమ్మికి తెలుసమ్మా. అందుకే...' అప్పుడే అక్కడికి వచ్చిన నారాయణ సమాధానమిచ్చాడు.

మోహనరావుతో కూడా ఇంకొక పెద్ద మనిషి వచ్చాడు. హడావిడి పడినంతసేపు పట్టలేదు వాళ్ళు వచ్చి వెళ్ళేసరికి.

విమల మనస్సులో ఆలోచనలు చెలరేగేయి. మల్లెపందిరి క్రింద పచార్లు చెయ్యసాగింది. నారాయణ చెల్లెల్ని వెతుక్కుంటూ వచ్చాడక్కడకు.

'విమ్మీ!'

'ఊఁ' అంది వెనక్కి తిరిగి. సాయంత్రం అలా పచార్లు చెయ్యడం తనకు అలవాటు.

'మోహనరావెలా వున్నాడు? నీకు నచ్చాడా విమ్మీ?' అన్నాడు.

'అందానికేం లోటు లేనట్టుందిలే' అంది కాస్సేపాగి వెటకారంగా.

'సీరియస్‌గా అడుగుతున్నాను చెప్పు విమ్మీ.'

'అన్నయ్యా! పేపర్లో హెడ్ లైన్సు చూసినంత మాత్రాన అసలు న్యూసు తెలుస్తుందా? అలాగే మనిషి పేరూ — ఉద్యోగం తెలిసినంత మాత్రాన అతని మనస్తత్వం తెలియకుండా ఎలా చెప్తాను? అందమైన వస్తువును కాని మనిషిని కాని చూస్తే మర్చంట్ ఆఫ్ వెనీస్‌లోని బెస్సేనియో, గోల్డ్ కేస్‌కెట్ గుర్తొస్తాయి' అంటూ నవ్వింది.

'అవన్నీ తెలుసుకోకుండానే మాట్లాడతామా మేం?'

'అది కాదన్నయ్యా. స్వయంగా మాట్లాడనిదే ఏం చెప్పను? అయినా అతనికి నచ్చాలిగా.' అని తన అభిప్రాయం తెలియజేసింది.

'నిజమే. ఇది మాడర్న్ ఫేషన్. నేనింకా పాతకాలంలోనే...'

'అది కాదన్నయ్యా.'

'తెలిసిందమ్మా నీ ఉద్దేశం. ఆ ఏర్పాటు నేను చేస్తాలే.' అని అక్కణ్ణుండి నిష్క్రమించాడు నారాయణ.

*    *    *

సాయంత్రం నాలుగయింది. పార్కంతా నిశ్శబ్దంగానే వుందింకా. ఎవరో ఇద్దరు ముగ్గురు తప్ప ఆ పార్కులో

వివ్వరూ లేరు. విమలా మోహన్‌రావు ఒకప్రక్క పచ్చని గడ్డిలో కూర్చున్నారు.

ఒంటరిగా కూర్చుని మగవానితో మాట్లాడ్డం వింతకాదు విమలకి. ఏ పార్కులో చూసినా స్నేహితులిలా జంటలు జంటలుగా కూర్చుంటారు పెద్ద పట్నాల్లో. వ్యక్తిగతంగా ఒకరి అభిప్రాయాలింకొకరు తెలుసుకోవడం మంచిదే. అదేం తప్పుకాదు. స్నేహితులవడానికూడా ఒకరి మనస్తత్వం ఇంకొకరు తెలుసుకుంటే ఆ స్నేహం దృఢం కాగలదు.

'వ్యక్తిగతంగా మాట్లాడాలని ...' విమల తన మాటలింకా పూర్తి చెయ్యలేదు. మోహన్ అందుకున్నాడు.

'ఐ ఎగ్రీ విత్‌యూ. మనిషి ముఖంలో మనస్తత్వం గ్రహించడం కంటే మనస్సు విప్పి మాట్లాడుకుంటే ఒకళ్ళొకరికి బాగా తెలుస్తుంది.' ఆ మాటతీరు ఎంతో ఇంపుగానూ ఆకర్షణీయంగానూ వుంది. ఇంగ్లీష్‌లో మాట్లాడే విధానం అతి సహజంగా వుంది. విమలతో ప్రత్యేకంగా ఏమీ మాట్లాడలేదతను.

'అయితే నా గురించి మీరేం తెలుసుకోనక్కర్లేదా!' అంది అతడి మౌనాన్ని చూసి.

'మనిషిని చూసి మనస్తత్వాన్ని గ్రహించగలను కొంతవరకు.' అని చెప్పసాగాడు. 'ఎవరైనా సరే ఏ విషయామైనా సరే నిస్సంకోచంగా అడిగేస్తారనుకుంటా మీరు. ఎదుటివారి మనస్సు నొప్పించాలని కాకపోయినా మీ ఉద్దేశం మీరు బయటపెట్టగల ధైర్యంవుంది. అవునా! మీ పద్ధతి బాగుంది ఇట్స్ రియల్లీ వెరీ గుడ్.' అన్నాడు ఆమెవైపు చూస్తూ చిరునవ్వుతో.

'ఏదైనా డెసిషన్ చెయ్యాలంటే క్రిందా మీదా పడి పదిసార్లాలోచించరు. వెంటనే ఏదో ఒక నిర్ణయానికి రాగలరు.' అన్నాడు తనే మళ్లీ. విమల ఆశ్చర్యం కొండంతలైంది.

'ఈ కాలంలో బర్నింగ్ ప్రాబ్లమ్ మీద మీ ఒపీనియనేమిటి?' అని అడిగింది. బలమైన కారణాన్ని మనస్సులో అణచిపెట్టి.

'బర్నింగ్ ప్రాబ్లమ్ అంటూనే ఏం చెప్పమంటారు? ఆ ప్రాబ్లమ్‌ని నిర్మూలించటానికి ప్రయత్నించాలి. కాని ఎక్కడ చూసినా స్వార్థం పెరిగిపోతూంది.' అన్నాడు అతి సామాన్యంగా.

'ఎవరికిమాత్రం లేదండీ. ప్రతీ వాళ్లకీ స్వార్థమే. ఎక్కడ చూసినా...' 'మీకు' అని చెప్పకపోయినా ఆ అర్థం గోచరిస్తోంది తన చూపులో.

'అంటే?' ఆశ్చర్యపోయాడు. 'నేనేం వ్యాపారస్థుణ్ని కాదు ఉద్యోగరీత్యా లంచాలు లభించే అవకాశం లేదు. అన్యాయం సొమ్ముతో ఎంతకాలం బాగుపడతారు? చిన్నతనం నుండీకూడా నేను ఒకరికి సహాయ పడాలనే ప్రయత్నించేవాణ్ణి. ఎన్నడూ ప్రతిఫలంకూడా ఆశించలేదు.' ఈ సారి అతడి ముఖంలో చిరునవ్వు కాదుకదా! ముఖం పాలిపోయింది. ఎవరైనా సరే 'నువ్వు చెడ్డవాడివి' అంటే ఎవ రొప్పుకుంటారు? నిజంగా తప్పుచేసిన వాళ్లే ఒప్పుకోరు. అటువంటప్పుడు తప్పుచెయ్యని వాళ్లూరుకుంటారా! అనవసరంగా నింద వేస్తే.


'సారీ. మీ గురించి నాకేం తెలియదు, మిమ్మల్ని అనాలన్న ఉద్దేశం కాదు. మీరు బాధపడుతున్నట్టున్నారు.' అని నొచ్చుకుంది.

'అదేం కాదు.' అన్నాడు తెచ్చుకున్న చిరునవ్వు తాండవం చెయ్యలేక చేస్తోంది అతడి ముఖంలో.

'ఈ ప్రపంచాన్ని చూస్తుంటే ఏమిటో చెప్పలేనిరోత. అందులో మన ఆచారాలూ సాంప్రదాయాలు చూస్తుంటే మరింత చిరాకు వేస్తుంది. మీరే ఆలోచించండి విషయం...వధూవరు లిద్దరూ ఉంటేనే కదా పెళ్లి జరుగుతుంది. అయితే వధువు తల్లిదండ్రు లెందుకు కొన్నివేలు గుమ్మరించాలి కట్నంగా? శక్తికొద్దీ ఇస్తే ఫర్వాలేదు. కాని ఇంతకట్నం ఇస్తేకాని చేసుకోము అంటారే. ఇప్పుడంతా ఆ కట్నండబ్బు ముందు తీసుకుని మరీ పెళ్లి చేస్తున్నారు. అంటే వాళ్లకు అమ్మాయి ముఖ్యం కాదన్నమాట. డబ్బే ప్రధానం. ఎన్నో చూస్తున్నాం. ఈ కట్నాలవల్ల ఎందరి భవిష్యత్తో పాడవుతోంది. తల్లితండ్రులంతా వారి పిల్లలు సుఖంగా వుండాలనే కోరుకుంటారు. శక్తికొద్దీ ఇవ్వాలనే చూస్తారు వారి పిల్లలకు, వాళ్ల సుఖ సంతోషాలకోసమే తాపత్రయ పడతారు. శక్త్యనుసారం పెట్టాలనే చూస్తారు. అలాంటప్పుడు ఎందుకీ నిర్బంధం? కట్నం ఇమ్మని.

పెద్దచదువులు చదివించాం. ఆ మాత్రం కట్నం తీసుకోకపోతే ఎలా అంటారు. అంటే కట్నం వస్తుందని చదివించారన్నమాట. అంతేకాని కొడుకు మీద ప్రేమ కాదన్నమాట అది.' ఆవేశంగా చెప్పింది విమల.

'ఇదంతా నాకు చెప్తున్నారు. అంటే నేనుకూడా ఆ కేటగిరికి చెందుతాననే మీ ఉద్దేశ్యం కాబోలు. మాకు ఈ కట్నకానుకలతో సంబంధంలేదు. ఇష్టమైతే పెళ్లి చేసుకోవడం, లేకపోతే లేదు. అంతేకాని



...' అంటున్నాడు ధీమాగా మోహన్ రావు.

'అయితే ... మీకు...తెలియదన్నమాట' ఆశ్చర్యంగా అతనివైపు చూస్తూ 'మన పెద్దవాళ్ళిదివరకే కట్న కానుకలు మాట్లాడుకున్నారు. మీ వాళ్ళడిగినంత ఇవ్వగలిగే స్థితిలో ఉండబట్టి...మీరూ... నేనూ ఇలా కలుసుకోగలిగాం. లేకపోతే మీరెవరో నేనెవరో. మీకు తెలుసనుకునే ఈ విషయం అడగాలనే నేను అనుకున్నాను. ఈ పద్ధతే మంచిది లెండి అమ్మాయి నచ్చినా కట్నం నచ్చక మానుకునే కంటే...' అంది హేళన ధ్వనించేటట్లు.

'ఆయామ్ వెరీసారీ, ఇలా నాకు తెలియదు. చెప్పినందుకు మీకు చాలా థాంక్స్'' అన్నాడు చిన్నబోయిన ముఖంతో కోపంగా.

'అనవసరంగా మీ మనసు గాయపరిచాను, అసలు విషయం తెలిసే ఉంటుందని. క్షమించండి ఈ కట్నాల వల్ల ఎంతోమంది వ్యథ చెందుతుంటే చూస్తూ చేసేదేమిలేక మానలేక బాధ పడుతున్నాను ఎన్ని పుస్తకాలు చదివినా ఎన్ని సినిమాలు చూసినా మనుష్యులు మాత్రం మారటంలేదు. మంచిని గ్రహించటం లేదు. ఎవరిని గురించో ఆలోచించేకంటే నేను ఆదర్శంగా నిలవాలని దృఢ నిశ్చయం చేసుకున్నాను. కట్నం తీసుకోని వ్యక్తినే నేను వివాహం చేసుకో

# యంగ్ బ్లడ్

దల్చాను. నేనొక్కర్తినే ఆచరిస్తే ఏమిటి ప్రయోజనం? అందరూ పూనుకోవాలి. అప్పుడే ఈ సమస్యా పరిష్కారం అవుతుంది. కాని ఎవ్వరూ పూనుకోరు. అందరూ మనస్సులో అనుకునేవారే కాని ధైర్యంగా ముందుకెవ్వరూ రారు.' అంది ప్రపంచంపోకడ అవగాహన చేసుకొని.

'ఎందుకు పూనుకోరు. ఇవి పెద్దవాళ్ళేర్పరచే ఆంక్షలు అడ్డు. ఇలాంటి వాటిని మనం లెక్కచెయ్యకూడదు. ప్రజల సౌభాగ్యమే దేశ సౌభాగ్యం. పెద్దలైనా పిన్నలైనా మంచి త్రోవలో నడవడమే శ్రేయస్కరం. ఈ విషయంలో నేను మీతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మన లాంటి వాళ్ళింకా లేకపోరు.' అన్నాడు కోపం చల్లార్చుకుని.

'మాటి కొక్కరుంటే ఏమిటి లాభం? మనుష్యులంతా మారాలి. అందరికీ ఈ చైతన్యం కలగాలి. గురజాడవారి ధర్మమా అని కొంతవరకైనా సంఘం మారింది. మొదట్లో తిట్టుకున్నా కన్యాశుల్కంలాగే మరొక రచన వెలువడాలి. ఈ కట్న కానుకలబాధ తగ్గాలి. కూతురికి కట్నం ఇవ్వాలి అనుకుంటూనే కొడుక్కి కట్నం రాబట్టాలి అని తాపత్రయ పడతారు. ఏమిటో ఈ మనుష్యులు.' అంది విసుగుచెందిన విమల.

'పూర్తిగా వీళ్లదే తప్పంటే అన్యాయమండి. ఇస్తున్నారు కనుక పుచ్చుకుంటున్నారు. ఇవ్వకపోతే ఏం చేస్తారు? ఇచ్చేవాళ్ళిస్తుంటే తీసుకునేవాళ్ళు తీసుకుంటున్నారు. ప్రతివాళ్ళు కట్నం ఇవ్వం అని పట్టుపట్టాలి. కాళ్ళ ముందు కొస్తున్న ధనాన్నెవరు కాలదన్నుకుంటారు చెప్పండి. ఈ సమస్యకు ముఖ్యకారణం ఆడపిల్లల తల్లిదండ్రులే.' అని వాదించాడు మోహన్.

నిజమే ఇస్తాం అంటే ఎవరు వద్దంటారు? ఎవరు పుచ్చుకోరు?

సాయంత్రం అవుతున్నకొద్దీ జనం అధికం కాసాగారు పార్కులో. పార్కంతా నిండుగా వుంది అక్కడక్కడ జంటలతో ఏకాంతంగానూ. పిల్లల సందడితోనూ.

'జస్ట్ వైటెమినిట్' అని విమల హడావిడిగా లేచి వెళ్ళింది నాలుగంగల్లో ఉన్న రోడ్డుదగ్గరకు. కొద్ది సెకెండ్లలో ఇంకొక అమ్మాయితో తిరిగి వచ్చింది.

'ఈమె నా ఫ్రెండ్ శ్రీలక్ష్మి ఎమ్మే' 'ఇతను మిస్టర్ మోహన్‌రావు బొంబేలో మరైన్ ఇంజనీరు' అని పరిచయం చేసింది. విమలా శ్రీలక్ష్మి స్వవిషయాలు మాట్లాడుకున్నారు దూరంగా నిల్చొని రెండు నిముషాలు. ఇద్దరూ అందంలో ఒకరితో ఒకరు పోటీ పడుతున్నట్లుంది చూపరులకు

'నేను వెళ్తాను విమలా ఇప్పటికే లేటయింది. అమ్మ చూస్తూ వుంటుంది నా కోసం' అని చెప్పి ఇద్దరిదగ్గరా సెలవు తీసుకుని వెళ్ళిపోయింది. ఆమె కట్టూ బొట్టూ ఆమెకు ఆభరణాలూ — అలంకరణాలూ సున్నితమైన మాటతీరూ నడకతీరూ ఆమె అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి.


స్నేహితురాల్ని సాగనంపి యథాస్థానంలోకి వచ్చింది విమల. 'రఘురాం అని మద్రాసులో ఇంజనీరుగా వుంటున్నారు'

'ఆ' అన్నాడు తెలిసినట్లు.

'మీకు తెలుసా?' అంది కుతూహలంగా.

'అహ ఏం చెప్తారోనని వింటున్నా..' అన్నాడు ఉత్సాహంగా.

'ఏమండి మంచి స్టోరీయే' అంటూ మొదలుపెట్టింది. 'శ్రీలక్ష్మిని చూశారుగా! తనకేమిటి లోటుంది? కాని కట్నం లోటుంది లెండి. తనంత తాను



తలపోదించు కుంటోంది. అతి కాదు! కొన్నివేలు గుమ్మరించే శక్తిలేదు. రఘురాం అని చెప్పారూ...అతను శ్రీలక్ష్మిని చూసుకున్నాడు తను ఎమ్మే ఫైనల్లో వున్నప్పుడు చదువుకున్నవాడు సంస్కారవంతుడేమో అనుకున్నాను. వెళ్లాక ఉత్తరం రాస్తాం అని వెళ్లిపోయారు వచ్చిన పెద్దమనుషులు. ఏభైవేలిస్తే పిల్లనిస్తామంటున్నారు.. లొంభై వేలతో చేసుకోమంటున్నారుట' అంటూ చెప్పించారు మధ్యవర్తుల ద్వారా నిజంగా అంత డిమాండు వుంటే ఇంకా ఎందు కాలస్యం? అంటే మీరు అంత ఇస్తారా అని ఇన్డైరెక్టుగా అడగటం అది. వాళ్ళు వెళ్ళిన తర్వాత ఉత్తరం లేదు. ఇంకా అతడికి పెళ్లయినట్టు లేదు. అసలు కారణం కట్నం కావాలి ఆ మాత్రం గ్రహించలేపోరు. పైగా కట్నం అక్కర్లేదు. దానిమీద ఆశ లేదు అని చెప్తూంటారు. ఏ పిల్లలు తల్లిదండ్రులు బాధపడుతుంటే సహించగలరు అందుకే శ్రీలక్ష్మి ఈ వివాహ ప్రసక్తే తలపెట్టనివ్వలేదు హాయిగా ఉద్యోగం చేస్తోంది. అసలు ఆడపిల్లలంతా కట్నం కట్టే స్ట్రైకు చెయ్యాలి' అంది కసిగా రోషంగా.

'రఘురాం మద్రాసు' అని మెదులుతోంది మోహన్ మదిలో. ఆలోచిస్తున్నాడు ఆ వ్యక్తి గురించి.

పార్కులో దీపాలప్పుడే వెలిగాయి నారాయణా సరోజ వస్తున్నారు

'లేద్దామా ఇంక? అన్నయ్యా వాళ్ళు వస్తున్నారు.' అంటూ లేచింది. మోహన్ కూడా లేచాడు. వస్తున్న యిద్దర్నీ చూసి 'ఈడూ జోడూ బాగుంది' అనుకున్నాడు మనస్సులోనే.

'ట్రైన్ టైమవుతున్నట్టుంది' అన్నాడు మోహన్ తొందర చేస్తూ.

'ఆ. మీ సామానింకా తేవాలి కదూ? ఫర్వాలేదులెండి. ఇంకా టైముంది.' అంటూ టాక్సీని పిల్చాడు నారాయణ నలుగురూ ఎక్కారు. శాంతిభవన్ వద్ద ఆగి సామాను తీసుకుని స్టేషన్కు బయల్దేరారు. ట్రైన్ బయల్దేరడానికింకా అరగంట టైముంది. నారాయణ మోహన్ రావుని ప్రక్కకు పిల్చి ఏదో చెప్తున్నాడు.





# అమృతాంజనం

## చప్పున పోగొడుతుంది!

తలనొప్పి, జలుబులు, బెణుకులు, కండరాలనొప్పి—వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. బాధగా ఉన్న చోటుమీద అమృతాంజనం రాయండి వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాలపైగా ఇంటింటి దీపమై వెలుగుతోంది అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గిర ఉంచుకోండి. అమృతాంజనం అధారేసే పెద్ద సీసాలలోనూ, చిన్న తర్వాల లోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది నొప్పులను, జలుబులను చప్పున, చల్లగా తగ్గిస్తుంది.

అమృతాంజన్ లిమిటెడ్

జమ్మీవారి లివర్క్యూర్ పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



సలహాలు యిచ్చుటకు నెలవారి మకాములు

| స్థలము | తేదీ & వేళ | | అడ్రసు |
|---|---|---|---|
| నెల్లూరు | 4 | ఉ. 9 నుండి మ. 12 | అజంతా హోటల్ ట్రంక్ రోడ్. |
| తిరుపతి | 5 | ఉ. 9 నుండి మ॥ 12<br>సా. 3 నుండి సా॥ 5 | హోటల్ భీమా అనెక్సి, లాడ్జింగ్ సెక్షన్. |
| చిత్తూరు | 6 | ఉ. 9 నుండి మ॥ 12 | ఎం.ఎస్.ఆర్. లాడ్జి, మెయిన్ రోడ్. |
| చీరాల | 13 | ఉ. 9 నుండి మ॥ 12 | రాజ్ మహల్ లాడ్జి, రైల్వేస్టేషన్ దగ్గర. |
| గుంటూరు | 14 | —డిటో— | మె॥ ది మెడికల్ స్టోర్సు, కొత్తపేట |
| తెనాలి | 15 | —డిటో— | కన్యకా పరమేశ్వరి సత్రం. |
| రాజమండ్రి | 16 | ఉ॥ 9 నుండి మ॥ 12<br>మ॥ 2 నుండి సా. 4 | మె॥ ఈశ్వరదాస్ & కంపెనీ, ఇన్నీస్‌పేట |

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

48/1, రాయపేట హైరోడ్, మద్రాసు—4. ఫోన్ : 72539

[illegible] ఎక్కడి [illegible] వింటున్నాడు. మధ్యలో చిరునవ్వు నవ్వు[illegible]తున్నాడు.

సరోజ మాట్లాడుతుంటే యాంత్రికంగా వింటోంది విమల. రైలు కదిలేటప్పుడు నలుగురూ రైలుదగ్గర కొచ్చారు. ఉత్తరం వ్రాయమని పదేపదే చెప్పాడు నారాయణ. అందరికీ నమస్కారం చేసి ఫస్ట్ క్లాస్ కంపార్టుమెంటులోకి వెళ్ళిపోయాడు. [illegible]ను ఏం చివంతవరకూ [illegible]యుర్యాపాడు.

* * *

మద్రాసు విమానాశ్రయానికి రఘురాం వచ్చాడు మోహనరావుని కలుసుకోడానికి. చాలారోజులకు కలుసుకున్నారేమో ఇద్దరూ సంతోషంతో ఉప్పొంగి పోయారు.

'ఏమిటింత హఠాత్తుగా వచ్చావ్. ఇంతకాలానికి జ్ఞాపకం వచ్చానన్నమాట.' అంటూ వాపోయాడు మిత్రుడు.

'నీకు మాత్రం...' అంటూ ఇద్దరూ బయటికి నడిచారు. ప్లిమత్ కారు ఆహ్వానిస్తోంది మూగగా. ఆనందంతో అదీ పరుగు తీసింది మిత్రుల్ని ఎక్కించుకుని.

చిన్న బంగళా ముందాగింది కారు. మోడర్న్ ఫేషన్ గావుంది ఆ కట్టడం. ఇంటిచుట్టూ తోటకూడా ఆధునికంగా పెంచబడుతోంది. ముందరి భాగంలో లాన్ అందంగా కత్తిరించబడి ఆకర్షణీయంగా వుంది. ఇంటిలోకూడా అందంగా వస్తువులన్నీ అమర్చబడి వున్నాయి.

# యంగ్ బ్లడ్

ఆ అలంకరణలలో ఎంత ధనవంతులో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు పల్లెలో భూములు ఇళ్ళూ వున్నాయి రఘురాంకి. ఉద్యోగం చేస్తున్నాడని మద్రాసులో బంగళా కొన్నారు అంత అవసరం లేకపోయినా.

వంటవాడు కాఫీ ఫలహారాలు తెచ్చి పెట్టి వెళ్ళిపోయాడు.

'రఘూ ఇంకా ఎన్నాళ్ళోయ్. వంటవాడి తిండి! నాకు చెల్లెళ్ళులేని లోటు ఎంత తొందరగా తీరుస్తావా అని చూస్తుంటే...'

'ఏమిటో, వన్నంటున్నావ్ నువ్వు మహా పెద్దవాడివయి పోయినట్టు. తమరికింకా హోటలుతిండి వదలాలని లేదు కాబోలు.' అనటంతో తికమక పడ్డాడు మోహన్.

'నాకు సెటిల్ అయ్యిందిలే. అందుకే నీకు చెప్తున్నా'

'అలాగా ఇంకా చెప్పవేం. ఈ గుడ్ న్యూసు! హార్టీ కంగ్రాట్స్ మా చెల్లెలిగారిదేవూరూ ఏమిటీ అన్నీ చెప్పు.' అంటూ సోఫాలో సర్దుకుని కూర్చున్నాడు.

'ప్రస్తుతం ఢిల్లీలో వుందిలే. పి.హెచ్.డి. చేస్తూ.'

'అమ్మో! కాని మోహన్ అంత చదువుకున్నమ్మాయి...' పూర్తి చెయ్యలేకపోయి మధ్యస్తంగా వూరుకున్నాడు.

[illegible] [illegible]. [illegible]టుంటే ఏం. ఎవ్వరైనాసరే భార్యాభర్తలిద్దరూ ఒకరి సుఖంకోసం మరొకరు చూస్తారు. చదువుకున్నంత మాత్రాన వారికి అభిరుచులూ అభిప్రాయాలూ వుండవా ఏమిటి రఘూ...సరే నీ సంగతి చెప్పు మరి.' అంటూ సోఫాలో 'వెనక్కు వ్రాలాడు.

'ఏం చెయ్యను మోహన్ నాకు మాత్రం ఇలాగే వుండిపోవాలనుందా! నాకు నచ్చితే అమ్మకు నచ్చదు. అమ్మకు ఇష్టమైతే నా కిష్టంలేకుండా వుంది. ఇలావుంది వ్యవహారం.' అన్నాడు దీనంగా.

'విజయవాడలో సుబ్బారావుగారని ఒకళ్ళున్నారు నీకు తెలుసా రఘూ?'

'ఆ ఒకసారి చూసాను ఏం?'

'వాళ్ళమ్మాయిని చూసావా ?'

'ఏం? నాకు పెళ్ళి సంబంధం మోసుకొచ్చావా నాయనా. చూడ్డం, వదిలెయ్యడంకూడా అయ్యాయి.' అన్నాడు నిస్పృహగా.

'ఊఁ. ఎందుకు వదిలేసారు?'

'ఏమిటో పెద్ద చదువు చదువుకున్న పిల్లట. అమ్మకు నచ్చలేదు చదువుకున్న పిల్ల అత్తగార్ని బాగా చూస్తుందో లేదోనని ఆవిడ అనుమానం. అమ్మను కష్టపెట్టలేక ఎటూ చెప్పలేక వూరుకున్నాను. ...నువ్వదృష్టవంతుడివి మోహన్ మీ యింట్లో నీ మాటను కాదనరు.'

'నాకుండవలసిన సమస్యలు నాకున్నాయి ...అయినా...'


ఇంతలో సంధ్య వచ్చింది మోహన్ మాటలు మధ్యలోనే ఆగిపోయేయి. రఘు అక్కయ్య సంధ్య. ఆ వూళ్ళోనే వుంటున్నారు ఆమె భర్త.

'ఎవరో అనుకున్నా. నువ్వా మోహన్! ఎప్పుడొచ్చావు?' అంది కుర్చీలో కూర్చుంటూ.

'అక్కయ్యా! మోహన్ పెళ్ళి కొడుకయ్యేడు.' అన్నాడు రఘు ఆనందాన్నాలికలోస్తూ. మోహన్ గుటకలు మ్రింగడం తప్ప ఏం చెయ్యలేక పోయాడు.

'కంగ్రాట్యులేషన్స్' అంది సంతోషిస్తూ.

[illegible]



టుందని అంటే రఘు నమ్మేడు. పైగా తన అక్కయ్యకు కూడా చెప్పేశాడు మోహన్ పెళ్ళని.

'రఘూ! మీ అక్కయ్యగారు గ్రాడ్యుయేట్. మీ చెల్లెలు ఎమ్. బి. చదువుతున్నారు. మన సాంప్రదాయాల ప్రకారం లేరూ వాళ్ళు? నీ భార్యమాత్రం చదువుకున్నదైతేయేం. ఏమండీ మీరు చెప్పండి' అన్నాడు అమాయకంగా మోహన్.

'ఏమిటింతకీ విషయం?' అంది ఇద్దరి వైపూ చూస్తూ.

'చదువుకున్నమ్మాయిని కోడలు చేసుకోడం అమ్మకిష్టంలేనిదే ఏంచెయ్యాలి! చెప్పక్కయ్యా' అంటూ అడిగాడు.

'చదువుకున్నదైనా ఫర్వాలేదు రఘూ అమ్మకి. కాని కూతుళ్ళకి కట్నాలు ఇచ్చుకుంటున్నాం కదా కొడుక్కి రాబట్టుకోవాలని ఆవిడ ఇది. చదువు, కట్నంతో వచ్చేకోడలు కోసం చూస్తోంది అమ్మ.'

నిర్ఘాంతపోయాడు రఘు. 'అమ్మ నాతో మాటవరుసకయినా అనలేదే అలా' అన్నాడు. అమాయకం కొట్టొచ్చి నట్టుంది అతడిలో. తల్లి స్వభావానికి సిగ్గుపడ్డాడు. అందులో మోహన్ముందు మరింత అవమానంగా అనిపించిందతడికి చదువుకునే రోజుల్లోకూడా ఎప్పుడూ ఆదర్శ వివాహాలే చేసుకోవాలనేవాడు. కట్నం డబ్బులంటేనే వళ్ళు మండేదతడికి. డిబేట్స్లోకూడా వాదించేవాడు దీనిగురించి. అటువంటి వాడిముందే ఇలా సంధ్య చెప్పడంతో కుంచించుకు పోయాడు.

'ఇలాంటివి మనతో చెప్పరు రఘూ అడ్డు చెప్తామని. ఆ విషయాలు పెద్దవాళ్ళే మాట్లాడేసు కుంటారు.' అనటంతో తేలికపడ్డాడు రఘు.

అరగంట కూర్చుని భర్త రావటంతో సంధ్య వెళ్ళిపోయింది. రఘు మోహన్ ఆరోజంతా అదే విషయం మాట్లాడు కున్నారు.

అసలు పెళ్ళి చేసుకునేవారికీ కట్నకానుక లక్కర్లేదు. పెద్దవాళ్ళ ప్రోద్బలం, వాళ్ళ ఆశలే దీనికి మూలకారణం. లక్షలు మూల్గుతున్నా ఇంకా కావాలనే ఆశ. కొందరు యువకులు కట్నాల విషయాల్లో మాత్రం తల్లిదండ్రులమాట జవదాటరు. చదువులో ఉంతలయి తల్లిదండ్రుల్ని లెక్కచెయ్యక పోయినా ఈ విషయంలో పెద్దవారితో ఏకీభవిస్తారు నిజంగా తెలివైన చదువూ సంస్కారం కల ఏ వ్యక్తీ ఈ కట్నాలకోసం ఆశించడు. ఇలాంటివి తీసుకోడానికి సిగ్గుపడ్తాడు. ఇలా తీసుకోవడం అవమానంగా భావించాలి.

'ఆస్థిలో చిల్లిగవ్వ ఇవ్వకపోయినా ఫర్వాలేదు. నా సంపాదన నాకు చాలు. కట్నంకోసం నా ఆశయాన్నెంతమాత్రం చంపుకోను...నాకు నచ్చిన అమ్మాయిన్నేను కట్నంలేకుండా వివాహం చేసుకుంటాను.' అని దృఢనిశ్చయానికి వచ్చాడు రఘు. అదే అన్నాడు మోహన్తో.

ఈ కట్నాల్ని, లంచాల్ని సాంగ్రదోలాలంటే యువతీ యువకులే పరిష్కారానికి పూనుకోవాలి. ఇలాంటి విషయాల్లో పెద్దలైనా (హోదాలో) తల్లిదండ్రులైనా లెక్కచెయ్యకూడదు. ఎన్ని విషయాల్లో తల్లిదండ్రు లెదిరించి వారికిష్టంలేని పని చెయ్యటం లేదు? వారి అనుమతి లేనిదే ఉద్యమాల్లో పాల్గొనడం లేదా? ఈ నిర్మూలనకు యువతీ యువకులే సహకరించాలి.

మనస్ఫూర్తిగా తల్చుకుంటే మానవుడు చెయ్యలేనిదేముంది. ధరలు ఆకాశాన్నంటుతుంటే కడుపునిండా ఆహారం తీసుకోటానికే అష్ట కష్టాలు పడుతున్నారు. వేసవికాలంలా వున్నాయి ధరలు. కట్నాల సమస్య రోహిణికార్తెలా మాడ్తోంటే వయస్సులోవున్న మగవాళ్ళు ఈ బాధలకు తట్టుకోలేక పరిష్కార మార్గం కనిపెట్టలేక తల వంచించుకుంటున్నారు.

కూతురికి కట్నం ఇచ్చి కొడుక్కి కట్నం తీసుకుని పెళ్ళిళ్ళు జరిపించేస్తున్నారు. ఒకరి దగ్గర్నుండి పుచ్చుకోవడ మెందుకు? ఇంకొకరి కివ్వడం యెందుకు? ఇచ్చుకోకుండా పుచ్చుకోకుండా వుంటే ఈసమస్యే వుండదుగా!

ఈ సమస్యా పరిష్కారానికి ముఖ్యపాత్రెవరు వహించాలి? యంగ్ బ్లడ్ తల్చుకోవాలే కాని చెయ్యలేని దేముంది? ఎందుకు చెయ్యలేరు!

రఘుకి శ్రీ లక్ష్మితో వివాహం జరిపించాలని పట్టుపట్టాడు మోహన్. తనకు విమల సహకారం లభించింది. సఫలీకృతులయ్యారిద్దరూ. మోహనరావు ఆదర్శాభిప్రాయాల్ని అవగాహన చేసుకున్న విమల అతణ్ణి వివాహ మాడటాని కంగీకరించింది.

వేసవిలో పరంధామయ్య గారింట పెళ్ళి పందిరి వెలసింది. దేదీప్యమానంగా లైట్సుతో అలంకరించారు. విమలకూ, శ్రీలక్ష్మికీ ఒకే పందిట్లో ఆదర్శవివాహాలు జరిగాయి. ●

